క్లుప్తంగా

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



నిజాంసాగర్: మత్స్య, బెస్త, బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ శుక్రవారం బిచ్కుందలో కేంద్ర మత్స్య, పశు పాలన, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పరుషోత్తం రూపాలాకు స్థానిక మత్స్యకార్మిక సంఘం నాయకులు రాములు, నారాయణ వినతిపత్రం అందజేశారు. అన్ని రంగాల్లో వెనుబడిన మత్స్యకార్మికులను ఎస్టీల్లో చేర్చాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

లింగంపేట: మండలంలోని పొల్కంపేట గ్రామానికి చెందిన దూరిశెట్టి లక్ష్మయ్య ఆవు శుక్రవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ సపోర్టింగ్ వైరుకు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా జేఎల్‌ఎం రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

కబ్జాదారుల నుంచి భూమి ఇప్పించాలి



రాజంపేట: మండల కేంద్రానికి చెందిన సర్వే నంబరు 634/జి లో ఉన్న 37 గుంటల తమ భూమిని కొందరు కబ్జా చేశారని జోగిపేట బాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. న్యాయం చేయాలని ఈ విషయమై తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చినా స్పందించలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి కబ్జాకు గురైన తన పొలాన్ని ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

విజేతలకు ట్రోఫీ అందజేత

రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేటలో కాసం హన్మంతరెడ్డి స్మారక క్రికెట్ పోటీల్లో బస్వన్నపల్లి టీమ్ మొదటి, ద్వితీయ బహుమతులు సాధించాయి. నిర్వాహకులు మహేష్ పంతులు, కాసం రాంరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు.

నీటి సమస్యను తీర్చాలి



రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేట 14వ వార్డులో నీటి ఎద్దడి తీర్చాలని కోరుతూ శుక్రవారం స్థానికులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. 15 రోజుల నుంచి కాలనీలో తీవ్ర నీటి ఎద్దటి ఉన్న విషయాన్ని పంచాయతీ పాలకవర్గ సభ్యులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. సమస్య తీర్చేందుకు పాలకవర్గ సభ్యులు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

బీఎస్పీ భరోసా సభ పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డి అర్బన్: బీఎస్పీ ఆధ్వర్యంలో వచ్చే నెల 7న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభకు తరలి రావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.బాల్‌రాజ్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో వాటికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వసంత, హరిలాల్‌నాయక్, భాస్కర్, స్వామి, బబ్లు, శంకర్, సమంత్, చిన్న లక్ష్మయ్య పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



భిక్కనూరు: రైతుల సంక్షేమం కోసం కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు గొల్కొండ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం భిక్కనూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న పసల్ బీమా పథకం రాష్ట్రంలోనూ అమలు చేసి ఉంటే రైతులకు ఎంతో ప్రయోజనం ఉండేదన్నారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పిట్ల రాజయ్య, రమేషరెడ్డి, గణేషరెడ్డి, అమృత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

- ఔట్ సోర్సింగ్ కార్యదర్శులకు జేపీఎస్‌లుగా అవకాశం ఇవ్వాలి
- జిల్లా వ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



రామారెడ్డిలో..



నాగిరెడ్డిపేటలో నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



పెద్దకొడప్‌గల్ ఎంపీడీవో ఆఫీసు వద్ద..



నిజాంసాగర్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: నాలుగేళ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీసుగా గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాల్సిందేనని జూనియర్ పంచాయతీ కార్యదర్శు (జేపీఎస్)లు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయాల వద్ద టెంట్లు వేసి అక్కడే కూర్చొని సమ్మెలో పాల్గొన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌లుగా నియమించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని వారు స్పష్టం చేశారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆందోళనకారులకు సంఘీభావం ప్రకటిస్తూ సమ్మెలో పాల్గొన్నారు. కామారెడ్డిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిమాండ్లు పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు.



పిట్లంలో..



కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద..



రాజంపేటలో..



దోమకొండలో..



నస్రుల్లాబాద్‌లో..



గాంధారిలో..



లింగంపేటలో..



భిక్కనూరులో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ప్రయోజనం



మాట్లాడుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలతో పాటు మిగిలిన అని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టేక్రియాల్‌లో మాజీ సర్పంచ్ దూలం నారాయణతో పాటు పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బాగుపడింది కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులే అని ఆరోపించారు.

తాడ్వాయి: మండలంలోని కన్‌కల్, కరడ్‌పల్లి గ్రామాలలో శుక్రవారం పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతందన్నారు.

తూకంలో మోసం చేస్తే చర్యలు

భిక్కనూరు: తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ అధికారి రాణి హెచ్చరించారు. శుక్రవారం భిక్కనూరులోని పలు వ్యాపార సంస్థల్లోని తూనిక యంత్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంతో సిబ్బంది విజయ్, షరీఫ్, రమేష్ పాల్గొన్నారు.

వివోఏల డిమాండ్లు పరిష్కరించాలి



లింగంపేటలో వివోఏలకు మద్దతు తెలుపుతున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి



ఎల్లారెడ్డిలో మోకాళ్లపై నిరసన..

లింగంపేట: గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వివోఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే వరకు తమ మద్దతు ఉంటుందని బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన లింగంపేట ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న వివోఏలకు సంఘీభావం ప్రకటించారు.

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో వీవోఏలు శుక్రవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. రూ.18 వేలు వేతనంతో పాటు రూ. 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీవోఏలు ఈశ్వర్, షఫియోద్దిన్, స్వప్న తదితరులు ఉన్నారు.

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు



సదాశివనగర్: ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు సూచించారు. శుక్రవారం మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ సదాశివరెడ్డి, సీఈవో భైరయ్య, ఏఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌ఐ సాహిత్య పాల్గొన్నారు.

నష్ట పరిహారం ఎప్పుడు ఇస్తారు?



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న రవీందర్‌రెడ్డి

ఎల్లారెడ్డి: అకాల వర్షాల వలన పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ. 20 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వెల్లుట్లపేటలో పంట పొలాలలను పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని కోరారు. ఆయన వెంట ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గణపతి ఉన్నారు.



బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎంపీపీ

ఆర్థిక సహాయం..

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో అకాల వర్షాల కారణంగా 14 మేకలు మృతి చెందడంతో మేకల యజమాని సాయిలుకు ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ ఉషాగౌడ్ శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి కూడా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పంట నష్ట పోయిన రైతులను పరావర్శించి ధైర్యం చెప్పారు.

మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వండి

కామారెడ్డి అర్బన్: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ కులాన్ని బీసీ–డి నుంచి బీసీ –ఏ జాబితాలో చేర్చాలని ముదిరాజ్ యువసేనా రాష్ట్ర కార్యదర్శి సొర్ల రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముదిరాజ్ యువసేనా సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో ముదిరాజ్‌లకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలన్నారు. 18 ఏళ్లు నిండి చేపలు పట్టే ముదిరాజ్‌లకు మత్స్యసహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ముదిరాజ్ యువసేన ప్రతినిధులు కాంత్రికుమార్, సాయి, లక్ష్మీకాంతం, విఠల్, సంతోష్, శ్రీకాంత్, గంగాకిషన్, నర్సింలు, అనిల్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ కుల ప్రతినిధులు

వ్యర్థాలు బయటకు రాకుండా చూడాలి



భిక్కనూరు: ప్రజల ప్రాణాలకు ఇబ్బందికరంగా ఎంఎస్‌ఎన్ ప్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలు బయటకు రాకుండా చూడాలని మండలంలోని కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. అధికారులు స్పందించి న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు. వారికి పెద్దమల్లారెడ్డి, కంచర్ల గ్రామస్తులు సంఘీభావం తెలిపారు.

ఆన్‌లైన్‌లో యూత్ సభ్యుల వివరాల నమోదు



మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి: యూత్ జోడో, బూత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన యూత్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్‌ల వారీగా యూత్ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నేషనల్ యూత్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అఫీజ్, వైస్ ఎంపీపీ నర్సింలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి



రాజంపేట: కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ బీరయ్య సూచించారు. శుక్రవాం ఆయన ఎల్లారెడ్డిపల్లి పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచ్ ప్రకాశ్, మాజీ ఎంపీపీ నీరడి శంకర్ పాల్గొన్నారు.

నర్సింగ్‌రామ్‌పల్లిలో..

నిజాంసాగర్: మండలంలోని నర్సింగ్‌రామ్‌పల్లిలో సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బరి సాయిలు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గైని విఠల్, ఆరోగ్య కార్యకర్తలు పుష్ప, సవిత తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నను కొనుగోలు చేయాలి



మద్నూర్: మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కోడిచిరలో శుక్రవారం రైతులు మాట్లాడుతూ మొక్కజొన్న కల్లాలు పూర్తయినా ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు మద్దతు ధర రూ. 1,962 ధర ఉన్నా బయట మార్కెట్లో రూ.1500 మించి కొనుగోలు చేయడం లేదని రైతులు పేర్కొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందడి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పైళ్ల సంతోషురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగార్తి రాంరెడ్డి, కోశాధికారిగా నల్ల లింగారెడ్డి, సహాయ కార్యదర్శిగా మద్ది క్రిష్ణరెడ్డి ఎన్నికయ్యారు.

వాహనాల సీజ్

గాంధారి: నంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై సుధాకర్ అన్నారు. శుక్రవారం గాంధారిలో సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నంబరు ప్లేట్లు లేని ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

మొలకెత్తిన ధాన్యం.. ఆందోళనలో అన్నదాత



బీర్కూర్ మండలం చించోలి గ్రామంలో మొలకెత్తిన ధాన్యం



మద్నూర్ మండలం సుల్తాన్‌పేట్‌లో నేలకొరిగిన వరి పంట

బాన్సువాడ: అకాల వర్షాలకు ధాన్యం గింజలు మొలకెత్తడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీర్కూర్ మండలం చించోలి గ్రామానికి చెందిన పలువురు రైతులు పది రోజుల కిందట నూర్పిళ్లు చేశారు. ధాన్యంను రోడ్లపై ఆరబెట్టి విక్రయించేందుకు ఎదరు చూస్తున్న సమయంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయి మొలకలు వచ్చాయి. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మద్నూర్: కోతకు వచ్చిన వరి పంట వర్షాలకు నేలకు వాలింది. మండలంలోని సుల్తాన్‌పేట్, కుర్లా, ఎస్‌బుర గ్రామాల్లో పంట పూర్తిగా దెబ్బతినింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గెలుపు ఓటములు సహజం



తాడ్వాయి: గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరుత్సాహ పడకుండా తిరిగి ఆడే క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రాపహాడ్‌లో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సౌజన్యంతో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో 40 జట్లు పాల్గొన్నాయి. పోటీలు వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ నర్సిములు, ఎంపీటీసీ జలందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

- నేటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

కామారెడ్డి రూరల్: మండలంలోని గర్గుల్ గ్రామ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు దేవిప్రసాద్, సర్పంచ్ చింతల రవితేజగౌడ్ తెలిపారు. శనివారం హోమం, కుంకుమార్చన, ఆదివారం రథోత్సవం ఉంటుందన్నారు.

- హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

ఎల్లారెడ్డి: మున్సిపాలిటీ పరిధిలోని పోసానిపల్లిలో శుక్రవారం హనుమాన్, శివలింగం, నంది, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు.

పర్మళ్ల గ్రామంలో..

లింగంపేట: మండలంలోని పర్మళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మాధవానంద సరస్వతి స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తారని వెల్లడించారు.

- మత్తడి పోశమ్మ జాతర

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామంలో మత్తడి పోశమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతులు ఎడ్లబండ్లను అలంకరించి గుడిచుట్టూ ప్రదక్షిణలు చేయించారు. శనివారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ సరళ తెలిపారు.

- ఘనంగా బగళాముఖీ జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలో బగళాముఖీ అమ్మవారి జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సంక్షిప్తం

చేపల మృత్యువాత

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని వెల్లుట్ల చెరువులో రూ. 60 వేలు విలువ చేసే చేప పిల్లలు మృతి చెందినట్లు మత్స్యకారులు తెలిపారు. వర్షానికి హేమగిరి చెరువు, దేవతుల కుంటలోని 6 క్వింటాళ్ల చేపలు మృతి చెందాయని తెలిపారు.

డాక్టర్ రాజీనామా ఆమోదం

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్ర ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ వైద్యుడు హరిసింగ్ చేసిన రాజీనామాను ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి ఆమోదించారు. తనపై జెడ్పీ వైస్ చైర్మన్ తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు మనస్థాపంతో డాక్టర్ రాజీనామా చేశారు. వైద్యులపై రాజకీయ నేతలను పెత్తనం తగదని డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఉద్యోగార్థులకు అన్నదానం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డికి చెందిన వ్యాపారి ఆకుల గోపి తన కుమార్తె సిరి జన్మదినం సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురు ఉద్యోగార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు పంపరి శ్రీనివాస్, కొత్తింటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.